రికార్డులు తనిఖీ చేస్తున్న వయోజన విద్య అదనపు సంచాలకులు ఉషారాణి

## పాఠ్య పుస్తకాల గోదాం తనిఖీ

జనగామ చౌరస్తా, మే 16 : జనగామ జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీలో గల జాతీయ పాఠ్య పుస్తకాల గోదాంను శుక్రవారం రాష్ట్ర వయోజన విద్య అదనపు సంచాలకులు జీ ఉషారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో నిల్వ చేసిన పుస్తకాలతో పాటు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఉషారాణి మాట్లాడుతూ ఇప్పటి వరకు జనగామ జిల్లాకు 82 శాతం పాఠ్య పుస్తకాలు చేరుకోగా, తొమ్మిది మండలాలకు వాటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో భోజన్న, ప్లానింగ్ అధికారి తోట రాజు, పాఠ్య పుస్తకాల మేనేజర్ సంపత్, వయోజన విద్య జిల్లా అధికారి విజయ్ కుమార్, కేశవ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

విద్యార్థులకు సూచనలిస్తున్న కొమురయ్య

స్టేషన్ ఘన్‌పూర్, మే 16 : విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడమే ధ్యేయమని ఎంఈవో కొమురయ్య అన్నారు. శివునిపల్లిలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును శుక్రవారం ఆయన సందర్శించారు. సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంపులో వివరించే అంశాలతో సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి ఏర్పడుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు కొండ రవి, మ్యూజిక్ టీచర్ శ్రావణ్ కుమార్, ఎంఆర్‌సీ సిబ్బంది గోరంట్ల గిరి పాల్గొన్నారు.

## ఆలయానికి టెంట్‌హౌస్ సామగ్రి అందజేత

సామగ్రిని అందిస్తున్న జితేందర్‌రెడ్డి

బచ్చన్నపేట, మే 16 : మండలంలోని కేశిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయానికి టెంట్‌హౌస్ సామగ్రిని బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్‌రెడ్డి తనవంతు సాయంగా అందించారు. హనుమాన్ భక్తుల కోరిక మేరకు చేయూతనందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, నాయకులు చల్ల అనిల్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, బాపిరాజు, నాగరాజు, శంకరయ్య, రాజమౌళి, అంజిరెడ్డి, నవీన్, అంబదాసు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT JANGAON**

G.W.O.P. NO. 04 OF 2025

**Between:**
1. Pajjuri Laxmi Narsaiah S/o late Murali Manohar, aged about 64, occupation: Business R/o H.No.2-1-40, old beat bazaar, Jangaon Town & District.
2. Master Gogana Yadu Nandhan, s/o late Venkata Nagaraju aged about: 15 years, occupation: student, R/o H.No.2-1-40 old beat bazaar, Jangaon Town District. (Minor) per Guardian Sri Pajjuri Laxmi Narsaiah

...Petitioners

**AND**

To whom so ever ...Respondents

Please take notice that the petitioner above named filed the petition under the provision of guardian and wards Act, 1980, that the Gogana Venkata Nagaraju the natural father of the minor petitioner No.2 died on 23-04-2023. The petitioner No.1 being the maternal grandfather of petitioner No.2 applied for appointment of legal guardian.

Thus "To whom so ever" by notice to attend the above said court either in person or through an advocate on 25-06-2025 at 10.30 AM to answer the said petition, failing which, the matter will be decided in your absence.

// BY ORDER OF COURT//
Date: 16-05-2025
**M. JAN REDDY,** ADVOCATE,
Jangaon . Cell: **9849588519**

## జిల్లాలో ముగ్గురు తహసీల్దార్ల బదిలీ

జనగామ చౌరస్తా, మే 16 : జనగామ జిల్లాలో ముగ్గురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ గురువారం రాత్రి చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇతర జిల్లాల నుంచి అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్‌లో వచ్చిన ముగ్గురు తహసీల్దార్లను తిరిగి వారి పూర్వ జిల్లాలకు పంపించారు. జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న చిన్న అప్పలనాయుడును రంగారెడ్డి జిల్లాకు, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా విధులు నిర్వహిస్తున్న ఎం వెంకన్నతో పాటు బచ్చన్నపేట తహసీల్దార్ ఎన్ తిరుపతి ప్రకాశ్ రావును సూర్యాపేట జిల్లాకు బదిలీ చేశారు. జనగామ జిల్లా నుంచి నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లిన తహసీల్దార్ స్వప్నతో పాటు మరికొందరు తహసీల్దార్లు తిరిగి జిల్లాకు బదిలీపై వస్తున్నట్లు సమాచారం.

## నేడు ఇసుక వేలం

రఘునాథపల్లి, మే 16: మండలంలోని నిడిగొండలో ఈనెల 17న ఇసుక వేలం నిర్వహించనున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నిడిగొండ శివారులోని లింగాల సతీశ్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 6వ తేదీన ఎనిమిది టిప్పర్ల ఇసుకను డంపు చేశారు. విషయం తెలుసుకున్న జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేశ్‌యాదవ్ ఇసుకను సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 11 గంటలకు ఇసుక వేలం వేస్తున్నామని, ఆసక్తిగల వారు పాల్గొనాలని ఎస్సై కోరారు.

## బీఆర్ఎస్ నేత ఆర్థిక సాయం

బచ్చన్నపేట, మే 16 : మండలంలోని కొన్నె గ్రామంలో శుక్రవారం జరిగిన ఓ పేదింటి పెళ్లికి బీఆర్ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన పట్నంశెట్టి కుమారస్వామి, రేణుక దంపతుల కుమార్తె భార్గవి వివాహం శనివారం జరిగింది. వధూవరులను ఆశీర్వదించి రూ.5 వేలు సాయం అందించారు. పేదలకు తనవంతు సాయం అందించడమే ధ్యేయమని శివకుమార్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొప్పురపు సిద్దారెడ్డి, ఉమెంతల మల్లారెడ్డి, తేలు శ్రీనివాస్, దశరథ, ప్రభాకర్, భద్రయ్య, రమేశ్, సిద్ధిరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-336370-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# క్రీడలతో యువతలో స్నేహభావం

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సారయ్యను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పల్లా

జనగామ, మే 16 (నమస్తే తెలంగాణ) : క్రీడలతో యువతలో స్నేహభావం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేలా దోహదపడుతాయని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట వద్ద రాష్ట్రస్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్ చాంపియన్‌షిప్– 2025 ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటేలా నెట్‌బాల్ ఆడి విజయం సాధించాలని పల్లా ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడలకు పెద్దపీట వేశామని, క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రొత్సహించి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దామన్నారు. ప్రభుత్వాలు మారినా క్రీడాకారులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు రావెల రవి, ఉల్లెంగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నేత**

స్టేషన్ ఘన్‌పూర్ : యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పెసరు సారయ్య శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరాడు. పార్టీ జిల్లా కార్యాలయంలో స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో సారయ్య చేరారు. సారయ్య మాట్లాడుతూ తాను తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్‌లో ఉన్నానని అన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయపోవడంతో ప్రజలు మండిపడుతున్నారని ఆయన తెలిపారు. అందుకే తాను బీఆర్ఎస్‌లో చేరానని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, ఆకుల కుమార్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, మాజి సర్పంచ్ సురేశ్, కనకం గణేశ్, గుండె మల్లేశ్, మారపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

**వధూవరులకు ఎమ్మెల్యే పల్లా ఆశీర్వాదం**

బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు జూకంటి కిష్టయ్య కుమారుడు హరిబాబు వివాహం శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో జరిగింది. వివాహానికి ఎమ్మెల్యే పల్లా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనుకయ్య, ఆజీం, అయిలయ్య, మహేందర్‌రెడ్డి, కరుణాకర్, సిద్ధార్థ, వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్ పాల్గొన్నారు.

## గ్రామ సభలపై కార్యదర్శులకు శిక్షణ

జనగామ చౌరస్తా, మే 16 : కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో 35 మంది పంచాయతీ కార్యదర్శులకు సమాచార హక్కు, గ్రామ సభల నిర్వహణపై ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి స్వరూప ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తొలిరోజు శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం–2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులతో అవగాహన కల్పించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు, సవాళ్లపై చర్చించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎం డీసీ కరుణాకర్, ఎంపీవో ప్రకాశ్, మాస్టర్ ట్రైయినర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తి చేయాలి

రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

జనగామ రూరల్, మే16 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అడవికేశ్వాపూర్, గానుగుపహాడ్‌లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మట్లాడారు. తేమశాతం చూసి ధాన్యం కొనుగోలు చేయాలని, కాంటా అనంతరం మిల్లులకు తరలించాలని ఆయన కోరారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీఎస్ హతీరాం, డీసీఎస్‌వో సరస్వతి, డీసీవో రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్**

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ ప్రకాశ్‌రావు సందర్శించారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలింపూర్, రామచంద్రాపూర్, కేశిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎంత ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు ఎంత స్టాకు ఉంది. గన్నీ బ్యాగులు సరిపడా ఉన్నాయా.. మిల్లర్లకు పంపిన ధాన్యంకు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయా లేదా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సమస్యలు రానివ్వొద్దన్నారు.

## విధుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

చిల్పూరు ఠాణా ఆవరణలో మొక్క నాటుతున్న సన్‌ప్రీత్ సింగ్

జనగామ చౌరస్తా, మే 16 : విధి నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం జనగామ (వెస్ట్‌జోన్) పరిధిలోని చిల్పూరు, తరిగొప్పుల, నర్మెట, జనగామ అర్బన్ పీఎస్‌లను సీపీ సన్‌ప్రీత్‌సింగ్ తొలిసారిగా సందర్శించారు. ఆయా పీఎస్‌ల పరిసరాలతో పాటు సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా స్టేషన్ల పరిధిలో నేరాల గురించి ఆరా తీశారు. అనంతరం జనగామ ఏసీపీ కార్యాలయ ఆవరణలో కొత్తగా నిర్మించిన వెస్ట్‌జోన్ పోలీస్ అధికారుల సమావేశ కార్యాలయాన్ని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ చేతన్ నితిన్‌తో కలిసి సీపీ సన్‌ప్రీత్ సింగ్ ప్రారంభించారు. పండ్ల మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలోని రౌడీ షీటర్ల ఇళ్లను సంబంధిత స్టేషన్ అధికారి సందర్శించాలని తెలిపారు. నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట ఏసీపీలు భీమ్‌శర్మ, నర్సయ్య, సీఐలు పీ దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

**చిల్పూరు ఠాణాలో మొక్కలు నాటిన సీపీ**

చిల్పూరు : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ శుక్రవారం సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం మొక్కను నాటి, విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలను స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను స్టేషన్ వారీగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకై, విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం గ్రామంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్రనాయక్, స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీం శర్మ, జనగామ రూరల్ రఘునాథపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిల్పూరు సబ్ ఇన్స్ స్పెక్టర్ సిరిపూరం నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## మోసాల కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

దేవరుప్పుల, మే 16: గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయని తీరుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం ఉందన్నారు. బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. అతిథులుగా రాష్ట్ర నాయకులు లేగ రాంమోహన్‌రెడ్డితోపాటు ఊడుగుల రమేశ్, జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దివాళాకోరు పాలన కొనసాగుతున్నదన్నారు. ఏడాదిన్నర పాలనలోనే అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం దేశచరిత్రలో లేదన్నారు. రైతుల రూ. 2 లక్షల రుణమాఫీ అమలు కాలేదని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందంలేదన్నారు. అందాల పోటీల పేర తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని విదేశీ వనితల వద్ద తాకట్టుపెట్టిన రేవంత్‌రెడ్డికి భవిష్యత్‌లో గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌లో అత్తాకోడళ్ల పంచాయతీ టీవీ సీరియల్‌ను తలపిస్తున్నదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి 18 నెలలుగా చెన్నూరు రిజర్వాయర్ పనులు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్, మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవర ఎల్లయ్య, చింత సృజన్‌కుమార్, బాగాల నవీన్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నర్సింహాచారి, గోలి పెద ఉప్పల్‌రెడ్డి, ఇల్లందుల భాస్కర్, సింహాద్రి, కర్ణాకర్, యాకన్న, శ్రీను, రాజు,గణేష్, మహేందర్, రంజిత్ పాల్గొన్నారు

## మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

జనగామ చౌరస్తా, మే 16 : జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ఏరియాకు చెందిన మంద అశోక్–అనిత దంపతుల చిన్న కుమారుడు యోగేశ్వర్ (19) శుక్రవారం యశ్వంతాపూర్ బ్రిడ్జి సమీపంలో శాతవాహన ఎక్స్‌ప్రెస్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు కాజీపేట జీఆర్పీ పోలీసులు తెలిపారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, పీసీ రాఘవేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

తరిగొప్పుల, మే 16: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని సోలిపురం, అబ్దుల్‌నాగారంలో మహిళా సంఘం ప్రతినిధులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మట్లాడుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, బత్తుల వీరస్వామి, బృంగి కార్తిక్, పారిజాతం, రవీనా, మంజుల, మహిళా సంఘం ప్రతినిధులు కనకమ్మ, రాజేశ్వరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో కాడెడ్లు మృతి

పాలకుర్తి, మే 16: పిడుగు పాటుతో రెండు కాడెడ్లు మృతి చెందిన ఘటన మండలంలోని దర్దేపల్లిలో గురువారం రాత్రి జరిగింది. బాధితుడు చిలువేరు శ్రీను కథనం ప్రకారం.. చిలువేరు శ్రీను రోజువారీలాగే తన రెండు ఎడ్లను గురువారం సాయంత్రం బావి వద్ద కట్టెశాడు. అదే రాత్రి జోరు వానతో పాటు పిడుగులు పడడంతో రెండు ఎడ్లు మృతి చెందాయి. దీంతో సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు శ్రీను విలపిస్తూ చెప్పాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. మరోవైపు దర్దేపల్లి గ్రామానికి చెందిన జలగం సోమయ్య, జలగం ముజీబ్, రాసాల యాదగిరికి చెందిన ఇండ్లు గాలి దూమారానికి రేకుల ఇంటి పైకప్పు లేచిపోయాయి. దీంతో ఇంట్లో ఉన్న వస్తువులకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం పరిశీలించి బాధితులను ఆదుకోవాలని పలువురు కోరారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య : కలెక్టర్

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 16 : మైనార్టీ గురుకుల పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో మైనార్టీ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ముస్లిం విద్యార్థులంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నచ్చిన కోర్సులను విద్యార్థులు ఎంపిక చేసుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో స్టేషన్ ఘన్‌పూర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంపట్లపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మైనార్టీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్లను కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా అధికారి బీ విక్రమ్‌కుమార్, జనగామ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌బాబు, స్టేషన్ ఘన్‌పూర్ ప్రిన్సిపాల్ మాధవి లత పాల్గొన్నారు.

**నేషనల్ ట్రస్ట్ చట్టంపై సమావేశం**

లోకల్ లెవెల్ కమిటీ (ఎల్ఎల్‌సీ) సమావేశాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా నిర్వహించారు. నేషనల్ ట్రస్ట్ చట్టం–1999 ప్రకారం దివ్యాంగులు లీగల్ గార్డియన్‌షిప్ పొందడానికి చేసుకున్న దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ ట్రస్ట్ చట్టాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ చట్టంతో దివ్యాంగులు మరింత రక్షణ పొందుతారని పేర్కొన్నారు.

**అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి**

జనగామ పట్టణ సుందరీకరణలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట, హనుమకొండ మార్గంలో ఉన్న బైపాస్ రోడ్డు, హైదరాబాద్ బైపాస్ రోడ్డు, పెంబర్తి బైపాస్ రోడ్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రవేశ మార్గం వద్ద స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్ పాల్గొన్నారు.

**తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి**

అకాల వర్షానికి తడిసిన ధాన్యంతో పాటు యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 57 లక్షల ఎకరాల్లో వరి పండిదన్నారు.

## మధ్యవర్తిత్వ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్జి విక్రం

రఘునాథపల్లి, మే 16: వివాదాల పరిష్కారం కోసం గ్రామంలో ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రం అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో శుక్రవారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సర్వజన మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఆయన 